నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
బుధవారం 25, ఫిబ్రవరి 2026 పేజీలు:4

## సంత స్థలంపై నిరంజన్‌రెడ్డి ఫైర్

- భూ సేకరణ పేరిట భారీ అవినీతి, దోపిడీకి కుట్ర
- న్యాయస్థాన తీర్పుతో నేతలు అభాసుపాలు

2



# త్వరలో పాలకుర్తికి వస్తా: సీఎం





- ఝాన్సీ, యశస్విని రెడ్డిలను అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- సమస్యలన్నీ పరిష్కరిస్తా వరాలజల్లు కురిపిస్తా
- సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన యశస్వినీ, ఝాన్సిరెడ్డి
- ఝాన్సీ యశస్విని రెడ్డిలతో సీఎం రేవంత్ రెడ్డి
- ఈ సమావేశం నియోజవర్గ అభివృద్ధికి దోహదపడతాయని పలువురు అభిప్రాయం
- ఈ యొక్క సమావేశంతో సంతోషం వ్యక్తం చేస్తున్న నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు

హైదరాబాద్, (ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 24:

**హైదరాబాద్‌లోని సీఎం రేవంత్‌రెడ్డి** నివాసంలో మంగళవారం రోజున పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ అనుమల ఝాన్సీ రెడ్డిలు సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి వారితో మాట్లాడుతూ.. అక్కా బాగున్నావా చెల్లి బాగున్నావా అంటూ ఝాన్సీ యశస్విని రెడ్డిలను పలకరిస్తూ ఆప్యాయంగా సీఎం రేవంత్ రెడ్డి పలకరించారు సర్పంచ్ ఎన్నికలలో మరియు మున్సిపల్ మిగతా 2లో..

# రాజ్యాంగ పరిరక్షణకు భారీ ధర్నా

(నేటి ఫోకస్‌న్యూస్/బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్)-ఫిబ్రవరి 24:

**మోమిన్ పేట మండలం ,అమ్రదికలన్ గ్రామంలో గత శనివారం** రాత్రి సుమారు 12 లేదా 1 గంటల సమయంలో గ్రామంలో గల Dr. బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని కొందరు గుర్తుతెలియని దుండగులు రాళ్ళతో దాడి చేయడం జరిగింది, ఉదయం పోలీస్ అధికారులకు సమాచారం అందించి ఈ చర్యకు కారణమైన వారిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను కోరడం జరిగింది, దీని పై ఎటువంటి స్పందన రాకపోవడంతో మిగతా 2లో..



# పెబ్బేరు సంత స్థలంపై నిరంజన్‌రెడ్డి ఫైర్



- భూ సేకరణ పేరిట భారీ అవినీతి, దోపిడీకి కుట్ర
- న్యాయస్థాన తీర్పుతో అభాసుపాలైన నేతలు

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

పెబ్బేరు సంత స్థల వివాదంపై మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఫైర్ అయ్యారు. 30 ఎకరాల 19 గుంటల భూమి ప్రభుత్వాని దేనని ఇందులో తాను కబ్జా చేయడానికి కుట్ర చేశానంటూ నీచమైన నిరాహార ఆరోపణలు చేసి రాజకీయ లబ్ధి పొందిన నేతలు న్యాయస్థాన తీర్పుతో కంగుతిని ప్రజల ముందు అభాసుపాలయ్యారని విమర్శించారు. గత మూడు దశాబ్దాలుగా న్యాయస్థానంలో స్థల వివాదం భూ యజమానులకు, దేవాదాయ శాఖకు మధ్య కొనసాగుతోందని పలుమార్లు భూ యజమానులకు సర్వే నంబర్ 392లో వరుసగా 2003, 2007, 2022 సంవత్స రాల్లో అనుకూలంగా తీర్పు వచ్చిందని తెలిపారు. న్యాయస్థాన తీర్పును అతిక్ర మించి రాజకీయ లబ్ధి కోసం ఎన్నికల సమయంలో సదరు భూమి ప్రభుత్వా నిదేనని ఇందులో తాను ఒక్క నెలలో కుర్చీ వేసుకుని చుట్టూ ప్రహరీ నిర్మించి సంత స్థలాన్ని కాపాడతానని లబ్ధి పొంది న నేతలు ఎక్కడున్నారని విమర్శించారు. పెబ్బేరు ప్రజల, వ్యాపారస్తుల క్షేమం కోసం భూ యజమానులతో ప్రభుత్వ పరంగా సంత కోసం 16 ఎకరాలు ఇస్తే ప్రత్యామ్నాయంగా వ్యవసాయ భూమి ఇప్పిస్తామని ఒప్పించి యజమానులతో అంగీకార పత్రం ఇప్పించామని ఇంతలోనే ఎన్నికలు వచ్చి ఆ ప్రక్రియ అలాగే నిలిచిపోయిందన్నారు. నేడు తాజాగా న్యాయస్థానం 30 ఎకరాల 19 భూమి యజమానులకు చెందుతుందని తీర్పు ఇవ్వడంతో ప్రగల్భాలు పలికిన నాయకులు ఎక్కడ ఉన్నారని దుయ్యబ ట్టారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం భూ యజమానులకు సంత స్థలంకు ప్రత్యామ్నాయంగా జిల్లా సరిహద్దులు దాటి అత్యంత విలువైన భూమిని అవుట ర్ రింగ్ రోడ్డు దగ్గరలో ఇప్పించి వేలకోట్ల భూమాఫియాకు తెరలే పినట్లు విశ్వసనీ యంగా తెలుస్తోందని చెప్పారు. కార్యక్ర మంలో నాయకులు వనం రాములు, దిలీప్ రెడ్డి, కర్రే స్వామి, కౌన్సిలర్ సౌజన్య, మన్యం, పెద్దింటి వెంకటేష్, రాజశేఖర్, విశ్వరూపం, ఎద్దుల సాయి, గోపి సహదేవుడు శేఖర్ గౌడ్ వడ్డే రమేష్ రామకృష్ణ శంభు రాము రాములు భారతి మాధవరెడ్డి నరేష్ మొగిలన్న అంజి రాములు పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ జగద్గురు ఆది శంకరాచార్యుల విగ్రహ స్థాపన మండప నిర్మాణ పూజా కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులి మామిడి రాజు

(నేటి ఫోకస్‌న్యూస్/బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్)-ఫిబ్రవరి24:

జహీరాబాదుకు సమీపంలోని బర్దిపూర్ ఆశ్రమంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ జగద్గురు ఆది శంకరాచార్యుల విగ్రహ ప్రతిష్ట నిమిత్తము నూతంగా నిర్మిస్తున్న మండప నిర్మాణానికి పూర్తిగా టేకు కట్టెను ఉపయోగించి అద్దాల మేడను నిర్మించుటకొరకు ఈ రోజు బర్దిపూర్ ఆశ్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులి మామిడి రాజు చేతుల మీదుగా ప్రతేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించి ఇట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమం శ్రీశ్రీశ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూత మహరాజ్, డా. సిద్దేశ్వర నందగిరి మహరాజ్ ల సమక్షంలో మరియు వేదంపండితుల మంత్రోచ్ఛారణల నడుమ ఇట్టి కార్యక్రమం



అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం, రాజు పటేల్, నర్సింలు, మన్నె మల్లేశం మరియు పండితులు మరియు పి. ఎం ఆర్ యువసేన నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.






# రాజ్యాంగ రక్షణ కోసం భారీ బహిరంగ ధర్నా

(మొదటి పేజీ తరువాయి)

ఈ రోజు అనగా 24-02-2026 రోజున వివిధ గ్రామాల అంబేద్కర్ సంఘాల సభ్యు లు, వివిధ పార్టీల అంబేద్కర్ అభిమాన నాయకుల మద్దతుతో మోమిన్ పేట లో భారీ బహి రంగ ధర్నా చేయడం జరిగింది, ఈ విషయంలో పోలీస్ అధికారులు 3 రోజుల సమయం కోరడం జరిగింది, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహంపై దాడి అనేది కేవలం ఒక విగ్రహంపై దాడి కాదు–అది భారత రాజ్యాంగంపై, సామాజిక న్యాయంపై, సమాన త్వంపై చేసిన దాడి!. ఇలాంటి దుశ్చర్యలను ఖండిస్తూ, నిందితులను వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని మేము గట్టిగా డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు అంబేద్కర్ సంఘాలు, ప్రజా యువజన సంఘాలు, దళిత, బహుజన, ప్రజాసంఘాలు అన్ని గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఈ ఉద్యమాన్ని విజయవంతం చేసారు.

# త్వరలో పాలకుర్తికి వస్తా: సీఎం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల్లో పాలకుర్తిలో వచ్చిన కాంగ్రెస్ పార్టీకి వచ్చిన విజయాలను అభినందిస్తూ ఝాన్సీ రెడ్డి యశస్విని రెడ్డిలను అభినందిస్తూ వారిని పలకరించారు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై నియోజకవర్గ సమస్యలపై సీఎం దృష్టికి ఝాన్సీ రెడ్డి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తీసుకెళ్లారు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి వారితో మాట్లాడుతూ త్వరలోనే పాలకుర్తి నియోజకవర్గనికి వస్తా పాలకుర్తి నియోజకవర్గం లో ఉన్న అన్ని సమస్యలు పరిష్కరిస్తా పాలకుర్తి నుంచి వర్గానికి సహకరిస్తా అని అంటూ ఝాన్సీ యశస్విని రెడ్డిలకు సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు ఈ సందర్భంగా ఈ యొక్క సమావేశం పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి సూచన అని భవిస్తూ మంచి శుభ పరిణామం అను వర్ణిస్తూ పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.





# దోమల నివారణకు చర్యలు చేపట్టిన సర్పంచ్

మాటేడు,తొర్రూర్ రూరల్ (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 24:

తొర్రూర్ మండలం, మాటేడు గ్రామంలో దోమలను అరికట్టేందుకు ఫాగింగ్ పద్ధతినీ గ్రామ సర్పంచ్ నాగరబోయిన సునీల్ యాదవ్ ప్రారంభించారు. దోమల వల్ల ప్రజలకు మలేరియా, డెంగ్యూ లాంటి భయంకరమైన విషజ్వరాలు వ్యాపిస్తాయి, కాబట్టి ఫాగింగ్ పద్ధతిలో దోమలకు పిచికారి చేయించడం జరిగింది అని సర్పంచ్ అన్నారు. ఈ కార్య క్రమం ఒక్క రోజే కాకుండా.. ప్రతి రోజు గ్రామంలోనీ అన్ని బజార్లకి, గ్రామపంచాయతీ సి బ్బంది ఫాగింగ్ ద్వారా దోమల పిచికారి చేస్తారు అని సర్పంచ్ సునీల్ యాదవ్ అన్నారు.



# గోశాలలో గోవులకు దాన తినిపించిన మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరు







(నేటి ఫోకస్‌న్యూస్/బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్)-ఫిబ్రవరి24:

సదాశివపేట శివారులోని వెంకటాపురం గ్రామ సమీపంలో శ్రీ గోపాల్ గోశాలను మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరు సందర్శించారు. ఆవులకు దాన వేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరు మాట్లాడుతూ గోవులకు దాన వేయడం తను అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. గోమాత మూడు కోట్ల దేవతలతో సమానమని, గోమాతకు పూజ చేసినట్లయితే మూడు కోట్ల దేవతలకు పూజ చేసినట్లేనని అన్నారు. అనంతరం గోశాల నిర్వాహకులతో గోవుల ఆరోగ్యం మరియు శుభ్రత పరిస్థితులను పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సద్దాం, మనీ, లాజర్, దిలీప్, నాని, నితిన్, నవీన్, హర్ష, అంజన్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ



- జీడిమెట్ల భూ సర్వేపై దక్కని ఊరట
- హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యానికి నిరాకరణ

న్యూఢిల్లీ/హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-ఫిబ్రవరి 24:

మాజీ మంత్రి సీహెచ్ మల్లారెడ్డి, ఆయన కుమారుడు మహేందర్ రెడ్డి, అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డిలకు సుప్రీంకోర్టు ఎదురుదెబ్బ తగిలింది. జీడిమెట్ల భూ సర్వే వ్యవహారంలో సుప్రీంకోర్టును ఆశ్రయించగా వారికి ఊరట దక్కలేదు. హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యానికి సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం జీడిమెట్లలోని సర్వే నం 82/1/ఈఈలో భాగమైన 0.33 గుంటల విస్తీర్ణంలోని భూమి హద్దులు నిర్ణయించేలా రెవెన్యూ అధికారులను ఆదేశించాలని కోరుతూ శేరి శ్రీనివాస్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ వేశారు. తమ హక్కులను ఉల్లంఘించేలా కుత్బుల్లాపూర్ తహసీల్దార్ జారీ చేసిన లేఖను ఆయన కోర్టులో సవాల్ చేశారు. అదే సర్వే నంబర్‌లోని మిగిలిన భూమిలోకి వెళ్లే దారిని పూర్తిగా మూసివేశారని పేర్కొన్నారు. దీనిపై విచారణ చేపట్టిన సింగిల్ జడ్జి.. దరఖాస్తు అందిన తేదీ నుంచి 45 పనిదినాల్లో చట్టప్రకారం సర్వే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.దీనిపై మల్లారెడ్డి తదితరులు డివిజన్ బెంచ్ ఎదుట సవాల్ చేశారు. ద్విసభ్య ధర్మాసనం కూడా సింగిల్ జడ్జి ఉత్తర్వులను సమర్థించింది. హైకోర్టు తీర్పును వారు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఆ పిటిషన్‌పై మంగళవారం జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎన్.వి. అంజరియాలతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. సర్వే ప్రక్రియ ఇప్పటికే పూర్తయిన నేపథ్యంలో తాము జోక్యం చేసుకోలేమని తేల్చిచెప్పింది.

## విప్లవ పోరాటానికి ముగింపు

- దేవ్‌జీ సహా నలుగురు అగ్రనేతల లొంగుబాటు
- రాష్ట్ర ప్రభుత్వ పునరావాస చర్యలతో లొంగుబాట్లు
- పార్టీలో తెలంగాణకు చెందినవారు ఇంకా 11 మంది
- వారు కూడా జనజీవన స్రవంతిలో కలవాలి: డీజీపీ

హైదరాబాద్,
(నేటి ఫోకస్ న్యూస్)-ఫిబ్రవరి 24:

తెలంగాణలో రూపుదిద్దుకున్న మావోయిస్టు విప్లవ పోరాటం ఇక్కడే ముగుస్తోందని రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న పునరావాస చర్యలను గమనించి మావోయిస్టులు లొంగిపోతున్నారని తెలిపారు. మంగళవారం మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ అప్రకటిత కార్యదర్శి తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ సహా నలుగురు అగ్రనేతలు పోలీసుల ఎదుట లొంగిపోయారు. హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో డీజీపీ సమక్షంలో దేవ్‌జీతోపాటు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు నూనె నర్సింహారెడ్డి అలియాస్ గంగన్న లొంగిపోయారు. ఈ సందర్భంగా శివధర్‌రెడ్డి మాటాడుతూ.. నలుగురు అగ్రనేతలు లొంగిపోవడం ద్వారా మావోయిస్టు పార్టీ అత్యున్నత సంస్థాగత నిర్మాణం పతనమైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభ్యర్థన మేరకు లొంగిపోతున్న మావోయిస్టుల పునరావాసానికి కట్టుబడి ఉంటామని, వారి ప్రాణాలకు తమ ప్రాణాలు అడ్డువేసి కాపాడుతామని ప్రకటించారు. గతేడాది నుంచి నేటి వరకు నలుగురు కేంద్ర కమిటీ సభ్యులు, 16 మంది రాష్ట్ర కమిటీ సభ్యులు, 26 మంది జిల్లా కమిటీల సభ్యులు, 85 మంది ఏరియా కమిటీ సభ్యులతోపాటు 460 మంది మావోయిస్టు పార్టీ కార్యకర్తలు కలిపి మొత్తం 591 మంది లొంగిపోయారని వెల్లడించారు. లొంగుబాటే కాకుండా తెలంగాణ ఎస్ఐబీ తీసుకున్న చర్యల వల్ల వీరు ఆయుధాలు కూడా అప్పగించారని, మొత్తం 142 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. మావోయిస్టు పార్టీ సంస్థాగత నిర్మాణం కుప్పకూలే దిశగా సాగుతుందన్న విషయాన్ని ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయని పేర్కొన్నారు.



## న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టం చేయాలి

- కల్వకుర్తి న్యాయవాదులు

కల్వకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 24:

రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టం ఏర్పాటు చేయాలని కల్వకుర్తి బార్ అసోసియేషన్ నాయకులు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చేపట్టిన పాదయాత్రకు సంఘీభావం గా కల్వకుర్తి కోర్టు సమీప ఆవరణలో న్యాయ వాదులు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా దీక్షలో వారు మాట్లాడుతూ న్యాయవాదులపై జరుగుతున్న దాడుల పట్ల నిరసన వ్యక్తం చేస్తూ అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ చేయాలంటూ కోర్టు ఆవరణలో దీక్ష చేపట్టారు. రాష్ట్రంలో దేశంలో న్యాయవాదులపై దాడులు చేయడం, హత్య చేయడం నిత్య కృత్యంగా మారిందని ఈ సందర్భంగా వారు విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులకు అన్ని వర్గాల వారికి రక్షణ చట్టాలు ఉన్నట్లుగానే న్యాయవాదులు కూడా రక్షణ చట్టం ఏర్పాటు చేస్తేనే వారికి భద్రత ఏర్పడుతుందని చెప్పారు. సోమవారం ప్రారంభించిన పాదయాత్ర భూత్పూర్ నుండి సెక్రటేరియట్ వరకు కొనసాగుతుందన్నారు. ఉమ్మడి జిల్లాలోని 14కోర్టులలో దీక్షలో పాల్గొంటున్నారని తెలిపారు. కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జే నరేందర్ రెడ్డి, చిందం కృష్ణయ్య, జంగయ్య, ప్రశాంత్, శ్రీను దీక్షలో కూర్చున్నారు.



## వర్తక సంఘం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

(నేటి ఫోకస్‌న్యూస్/బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్)-ఫిబ్రవరి24:

సర్దార్ వల్లభాయ్ పటేల్ గంజి మార్కెట్ వర్తక సంఘం అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంజమ్మ సత్యనారాయణ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ రేణుక చిరు నూతనంగా ఎన్నికైన సందర్భంగా సన్మానించడం జరిగింది. మరియు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణకు మార్కెట్ కమిటీ అసోసియేషన్ సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్లు మాట్లాడుతూ మార్కెట్ గంజిలో సమస్య ఏదైనా ఉండి, తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే వాటిని పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో వర్తక సంఘం గౌరవ అధ్యక్షులు కొత్త రమేష్, అధ్యక్షులు గుద్దేటి విశ్వేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ నిజాంపురం అశోక్, సెక్రెటరీ వెన్ను ప్రమోద్ కుమార్, జాయింట్ సెక్రెటరీ ఓదెల రవీందర్, కోశాధికారి తాటికొండ వైద్యనాథ్, కమిటీ మెంబర్లు కొత్త రమేష్ పాల్గొన్నారు.